# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శనివారం 15, ఏప్రిల్ 2023 | 8 పేజీలు


అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ

## ముందుకు తీసుకెళ్లాలి



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2 లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 35

సహర్
ఉ॥ 04 : 33

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే

# సత్యాగ్రహ సభ


2లో...



- విగ్రహాలను నిర్మిస్తూ ప్రజలకు ఉర్లు వేస్తున్నారు
- తండ్రి లిక్విడ్ కోసం, కూతురు లిక్కర్ కోసం, కొడుకు లీకుల కోసం
- ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో నిర్వహించిన జైభారత్ సత్యాగ్రహ భారీ బహిరంగ సభకు జనం తండోపతండాలుగా హాజరయ్యారు. ఈ సభను ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ దేశంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ అరాచక పాలన సాగిస్తున్నారని అది అంతం కావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు.



- ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు
- తెలంగాణ ప్రాంత సంపర్క ప్రముఖ్ సుంకరి సాయి

8లో

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ పట్టణంలోని రాంరావుబాగ్ కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను హిందూ వాహిని ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత సంపర్క ప్రముఖ్ సుంకరి సాయి, హిందూవాహిని ఇందూర్ విభాగ్ ప్రముఖ్ మందుల విక్కిలు, హిందూవాహిని నాయకులు, యువకులు కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేశారు.

ప్రపంచం గర్వించదగ్గ

## మహామేధావి బాబాసాహెబ్

# అంబేద్కర్

రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ సేవలు

# చిరస్మరణీయం

2లో...



-జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ న్యాయ వాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా సంఘ సంస్కర్తగా రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు అందించిన సేవలు సదా చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం డా.బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి. రాహుల్, పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

2లో

# వాల్టా చట్టం

## అక్రమార్కులకే చుట్టం



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

అధికారుల్లో నెలకొన్న ఉదాసీన వైఖరిని కొందరు అక్రమార్కులు సొమ్ము చేసు కుంటున్నారు. ఫలితంగా వాల్టా చట్టం క్షేత్ర స్థాయిలో అమలుకు నోచు కోవడం లేదు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే సత్యాగ్రహ సభ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** దేశసంపదను రాష్ట్ర సంపదను అధానీలకు అంబానీలకు దోచిపెడుతుంటే బంగారు తెలంగాణ ఎలా అవుతుంది. ప్రజాస్వామ్యం ఎలా నిలుస్తుంది. రాష్ట్రం తెచ్చుకున్నదే పేదల బ్రతుకులు బాగుపడతాయని ఎంతోమంది బలిదానాలకు కారణభూతమై ఏర్పడిన తెలంగాణ, సోనియా గాంధీ దయ తలచుకుంటే తెలంగాణ వచ్చేది కాదని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీని పార్లమెంటు నుండి సస్పెండ్ చేయడం ఏమిటని, ఎక్కడో ఏదో మాట్లాడాడని కేసు పెట్టి అక్రమంగా



ఆయనను పార్లమెంట్‌కు దూరం చేశారని ఇదంతా కుట్రలో భాగమేనని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లాలో విస్తరించిన సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డలుగా మార్చారు ఆనకట్టలు కట్టి స్థానిక ప్రాంతాలను సస్యశ్యామలం చేయాల్సింది పోయి నీటిని వేరే చోటికి తరలించి ఇక్కడ రైతుల పొలాలను బీల్లుగా మారుస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలిస్తామని మోసం చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చి అది మర్చిపోయారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అన్ని నిత్యవసరాలపై రేట్లు పెంచేసి సామాన్ల నడ్డి విరుస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే పేదలకు అన్ని రకాలుగా ఆదుకుంటామని సింగరేణి గనులను కాపాడుతామని గిరిజన బిడ్డలకు పోడు పట్టాలిస్తామని, యువతకు ఉద్యోగం కల్పిస్తామని, ఒక్కసారి మాకు అవకాశం ఇస్తే దేశంలో పేదరికం లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ రోజు భారతదేశానికి సంబంధించినంత వరకు పరమ పవిత్రమైన రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టిన రోజు




అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో చూపిస్తున్న నాయకుడు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. ఈ రోజు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యం మీద దాడి జరుగుతుంటే వారి నాయకత్వంలో ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని కాపడ్డం కోసం జై భారత్ సత్యాగ్రహ సభలను నిర్వహిస్తున్నాం. ఈ సత్యాగ్రహ సభల ద్వారా తెచ్చుకున్న స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే. మంచిర్యాల సభ దేశానికి దశదిశ నిర్దేశం చేస్తుంది. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని ఊరూరు తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ఈ పాదయాత్ర చేపట్టడం జరిగింది. పాదయాత్ర ప్రారంభం నుంచి జరిగిన ప్రతి సంఘటన నాకు అత్యంత శక్తిని ఇస్తూ నన్ను నడిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ అంబేద్కర్ చెప్పిన రాజకీయ, ఆర్థిక, సమానత్వం కోసం పోరాటం చేస్తున్నారు. ఈ దేశ సంపద, ప్రజల సంపద ప్రజలకే ఉండాలని పోరాటం చేస్తున్నారు. ఈ దేశ సంపదను, అదానికో, అంబానికో, నీరవ్ మోదికో దోచిపెట్టి ధనవంతులు మరింత పేదవాళ్లుగా దోపిడికి గురవుతూంటే..చూసి తట్టుకోలేక కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ పాదయాత్ర చేశారు. మతోన్మాద శక్తుల చేతుల్లోంచి దేశాన్ని రక్షించుకోవడం కోసం ఆయన నడుస్తుంటే భయపడి ఆయనపై తప్పుడు కేసులు పెట్టి, ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసింది బీజేపి. ఇది దుర్మార్గమైన కుట్ర. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వనరులూన్నయి. పచ్చటి ప్రకృతి ఉంది. మనసునిండా ప్రేమించే గిరిజన బిడ్డలున్నారు. రాష్ట్రం తెచ్చుకున్న ఆదిలాబాద్ బిడ్డలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పోడు భూముల సమస్య ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములను పట్టాలిచ్చి పంచింది. మా భూములు మాకే, మా సంపద మాకే, మా ఉద్యోగాలు మాకే అని పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొత్త భూములు పంచకపోగా..పంచిన ప్రతి గ్రామంలో చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆదివాసీలకు, గిరిజనులకు, పోడు భూముల పట్టాలు ఇస్తాం. ప్రాణహిత ప్రాజెక్టును బొందపెట్టి.. ఈ జిల్లా సస్యశ్యామలం కాకుండా చేసి, కాళేశ్వరం పేరుతో ఈ జిల్లాను ముంచుతున్న ఈ కేసిఆర్ ప్రభుత్వాన్ని కూడా ముంచాలని చెప్పేందుకే ఈ సభను ఏర్పాటు చేశాము. తప్పనిసరిగా కాళేశ్వరం ప్రాజెక్టులో కేసిఆర్‌ను ముంచిముంచి వదిలిపెడదాం. కాంగ్రెస్ ప్రభుత్వంమే 2023లో అధికారంలోకి వస్తుంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కడతాం..ఆదిలాబాద్ జిల్లా భూములకు నీళ్ల పారిస్తాం. సింగరేణి అనేది తెలంగాణ పాలిట ఉద్యోగాల గని. మనం పోరాటాలు చేసింది కూడా ఉద్యోగాల కోసమే ఒకప్పుడు సింగరేణిలో లక్ష 5వేల ఉద్యోగాలుంటే ఇప్పుడు 42వేలకు కుదించి, అనేక బొగ్గు బావుల్ని ప్రైవేటన పరం చేస్తుంటే..చూస్తు ఊరుకోవడానికి సిద్దంగా లేము.. ఈ సంపదను మనది.. ఈ ఉద్యోగాలు మనవి. ప్రైవేటుకు ఇవ్వడం వల్ల రూరల్ ఆఫ్ రిజర్వేషన్ లేక ఎస్సీ, ఎస్టీలు ఉద్యోగాలు కోల్పోతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంత బొగ్గు గనుల్ని సింగరేణికే ఉంచుతాం. ఉద్యోగాలన్ని స్థానికులకే ఇస్తాం. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తాం. మూడురకాల భూమి, దళిత బంధు, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని అనేక భ్రమలు కల్పించి అధికారంలోకి వచ్చిన కేసిఆర్‌బొగ్గు బావుల్ని అమ్ముకోవడం ఒక్కటే కాదు.. వెట్టి చాకిరి నిర్మూలన కోసం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను సైతం ధరణి పేరుమీద వెనక్కి లాక్కుని పేదవాళ్లకు భూములు లేకుండా చేస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం. ప్రతి పేదవారికి ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు ఇస్తాం ఫారెస్ట్ రైట్ యాక్ట్‌ను పక్కాగా అమలు చేస్తాం. సింగరేణి ఉద్యోగాలు స్థానికులకే ఉండేలా చేస్తాం.

# వాల్టా చట్టం, అక్రమార్కులకే చుట్టం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** అధికారుల్లో నెలకొన్న ఉదాసీన వైఖరిని కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా వాల్టా చట్టం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. బోరుబావుల తవ్వకం, చెట్లనరికివేత, నదులు, వాగుల నుంచి ఇసుకతీత, తీగునీటి వనరుల కలుషితం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టపడకపోగా పరిమితమవుతున్నాయి..సంబంధిత అధికారులు దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించకపోవడం పై చట్టం దుర్వినియోగం అవుతుంది. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అధికారులు దీనిని పట్టించుకోకపోవడంతో అవగాహన లేమీతో కొందరు, తెలిసి కావలనే తప్పులు చేస్తున్న అక్రమార్కులు కొందరుఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల ఇష్టం వచ్చినట్లుగా బోర్ల తవ్వకం చేపడుతున్నారు. బోరుబావుల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ప్రతిబావి యజమాని రెవెన్యూ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. బోరు తవ్వకం సమయంలో సమీపంలోని మరో బోరు బావికి కనీసం 200 మిటర్ల దూరం పాటించాలి. కొత్తగా బోరుబావి వేసుకునే రైతు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా శాస్త్రీయ పద్దతులను అనుసరించి జియాలాజికల్ అధికారులు సర్వే నిర్వహిస్తారు. అధికారులు సూచించిన ప్రదేశంలో బోరు బావి పడకుంటే రూ.10వేల వరకు బాధిత రైతుకు భీమా సౌకర్యం లభిస్తుండా. అయితే రైతుల్లో నెలకొన్న అవగాహన లోపంతో తమ ఇష్టానుసారంగా బోరు బావులు తవ్వించి ఆర్థికంగా నష్టపోతున్నారు. రిగ్గుల రిజిస్ట్రేషన్ బోరుబావులు తవ్వే రిగ్గుల రిజిస్ట్రేషన్ బోరుబావులు తవ్వే రిగ్గుల యజమాని రూ.10వేలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ లేకుండా బోరుబావులను తవ్వుతున్న రిగ్గులను అధికారులు సీజ్ చేయాల్సి ఉంటుంది. అలాంటి చర్యలేవీ లేకపోవడంతో రిగ్గుల యాజమాన్యాలు తమకు నచ్చిన ప్రదేశంలో బోరుబావి తవ్వకాలు చేపట్టి రైతుల నుంచి వేలాది రూపాయాలు వసూలు చేస్తున్నారు.

**-వాల్టా చట్టం ఏం చెబుతోంది? అధికారుల నిఘా ఏమైంది?**

బోరు బావులు తవ్వకంపై మన రాష్ట్రంలో ప్రత్యేకంగా ఒక చట్టం ఉంది. అదే వాల్టా చట్టం. భూగర్భ జలాలను కాపాడుకోవడం కోసం 2002లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చింది.(వాటర్) నీరు, (లాండ్) భూమి, (ట్రీస్) చెట్లుగా ఈ చట్టానికి పేరు పెట్టారు. ఈ చట్టం ప్రకారం బోరు బావులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అక్కడి టెక్నికల్ ఆఫీసర్ సర్వే చేసి ఆ ప్రాంతంలో నీళ్ల పడే అవకాశం ఉన్నదని సర్టిఫికెట్ ఇస్తేనే ఫైనల్‌గా బోరు బావి తవ్వుకోవడానికి పర్మిషన్ వచ్చినట్లు అంతేకాదు బోరు బావిలో నీళ్ల పడకపోతే బావిని అలా గాలికి వదిలేయకూడదు. బోరు బావిని పూర్తిగా పూడ్చివేయాలి. రిపేర్ల కోసం ఎప్పుడేనా తీసివేసినా, మళ్లీ చాలా జాగ్రత్తగా కప్పేయాలి. వాల్టా చట్టాన్ని అంత పకడ్బందీగా రూపొందించారు. అయితే చట్టం ఎంత పకడ్బందీగా ఉన్నా నిబంధనలను గాలికొదిలేసి ఎడాపెడా బోర్లు వేస్తున్నారు

## రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్
# సేవలు చిరస్మరణీయం

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ న్యాయ వాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా సంఘ సంస్కర్తగా రాజ్యా ంగాన్ని రచించి దేశ ప్రజలకు అందించిన సేవలు సదా చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం డా.బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి. రాహుల్, దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాల వలన నేడు మనం స్వేచ్ఛాయుతమైన జీవితాన్ని అనుభవిస్తున్నామని అన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని తెలిపారు. వివిధ దేశాల నుండి విశ్వవిద్యాలయాల ద్వారా డాక్టరేట్ పట్టాలు పొంది న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో దేశానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. అంబేద్కర్ మరణానంతరం ఆయన సేవలకు గుర్తింపుకు భారత ప్రభుత్వం 1990లో అత్యున్నత పౌర పురస్కారం అయిన భారతరత్నను అందించి గౌరవించుకోవడం జరిగిందని, అంబేద్కర్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటిపేజి తరువాయి :** ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్‌లో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ నాయకత్వంలో నూతన భారీ కాంస్య అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, బహుజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో యువత కేరింతలు కొడుతూ సంబరాలు జరుపుకన్నారు. జై బీమ్ అనే నినాదం హోరెత్తించారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

## విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బయల్దేరిన నాయకులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

అంబేద్కర్ జయంతిని పురష్కరించుకుని హైదరాబాద్‌లో శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పట్టణానికి చెందిన నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సుల్లో బయల్దేరి వెళ్లారు. బయల్దేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, నాయకులు, అంబేద్కర్ అభిమానులు, అంబేద్కర్ సంఘు, యువజన సంఘు నాయకులున్నారు.

# ప్రపంచ మేధావి, బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ దళితమోర్చా ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీతో మినీట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వరకు చేరకుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్యలు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రధాని నరేంద్రమోడీ ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రపంచానికి చాటేవిధంగా పంచతీర్థాల పేరుతో ప్రధాని నరేంద్రమోడీ అంబేద్కర్‌కు సంబంధించిన ఐదు ప్రదేశాలనఉ అబివృద్ధి చేసి ఆయన జీవిత చరిత్ర ప్రజలకు తెలిసే విధంగా చేయడం జరుగుతుందన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వాళ్లని ఎస్సీ, ఎస్టీ,బీసీలు రాజకీయాల్లో రావడానికి ఉపయోగపడుతుందన్నారు. ఆయన చేసిన రిజర్వేషన్ల వల్లనే కేంద్రంలో 12 మందికి మంత్రివర్గంలో చోటు కల్పించడం జరిగిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి అంబేద్కర్ చాలా పాటుపడ్డాడని, దళిత ముఖ్యమంత్రి చేస్తాననిచెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను మోసం చేశాడన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయేది కేవలం బీజేపీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, అలివేలు మంగ, కొరిపెల్లి శ్రావణ్‌రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడు మురళి, ఒడిసెల అర్జున్, నారాయణగౌడ్, అనుముల శ్రావణ్, అంజుకుమార్ రెడ్డి, ఒడిసెల శ్రీనివాస్, ఆడెపు సుధాకర్, ఉంగరాల రాజు, చంద్రశేఖర్, వినోద్‌కుమార్, అల్లం భాస్కర్, శ్రీరామోజు నరేష్, ఆనంద్, రాజేందర్, దశరథ్ పోశెట్టి, తోకల అనిల్, లవకుమార్‌గౌడ్, దిలీప్, రావుల రాము, తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం రోజు సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ సాగర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలను మరిచారని,దళితులను అధోగతిపాలు చేశాడన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రమం పేరుచెప్పి దళితులను మోసం చేస్తున్నాడని భారతీయ జనతాపార్టీ దళితమోర్చా ప్రశ్నిస్తుందని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఏమాయే, డబుల్‌బెడ్‌రూమ్‌లు ఏమాయే, దళిత కుటుంబానికి 10 లక్షలు ఎటుపాయే అని దళితుల నోట్లో మట్టికొడుతున్న కేసీఆర్‌కు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని మండిపడ్డారు. భారతీయ జనతాపార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది వినోద్, నాయకఉలు సురేందర్ కుమార్, సాయన్న, ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శప్రాయుడు బాబాసాహెబ్ అంబేద్కర్

ముధోల్, ప్రభాతవార్త :



ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత 132వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రోజు ముధోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సిఐ వినోద్‌రెడ్డి, ఎస్సై సాయికిరణ్, సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్,టిజెఎస్ నియోజకవర్గ ఇంచార్జి సర్దార్ వినోద్‌కుమార్‌తో పాటు దళిత సంఘాలు, వీడీసీ, ఆయా పార్టీల నాయకఉలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు పంచశీల జెండాను ఆవిష్కరించి గౌతమబుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత చిత్ర పటాలకు దీప దూప పూజలు చేశారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలను రాజ్యాంగం కల్పించిన ఘనత బాబాసాహెబ్‌కు దక్కుతుందని వెల్లడించారు. గురకుల పాఠశాలలో విద్యార్థులు రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. యఉవత మహనీయులను ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో పయనించాలని సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్, ఎంపిటిసి సభ్యులు భూమేష్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ సంస్కార్ విభాగ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రమేష్‌బాబు, బౌద్ధ ఆచార్యులు రామారావు గురూజీ, తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోల్ల రమేష్, ఎంపిటిసి సభ్యులు సరళ శ్రీనివాస్, దేవోజి భూమేష్, కోఆప్షన్ సభ్యుడు ఖాలిద్, బిజెపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, వీడిసి అధ్యక్షుడు గుంజలోల్ల నారాయణ, కోశాధికారి మేత్రి సాయినాథ్, మాజీ ఎంపిటిసి పోతన్నయాదవ్, నాయకులు మదన్‌మోరె, సంజయ్, సుధాకర్, యాదవ్, బిజెపి నాయకులు టి.రమేష్, పోతన్న, మోచీ సంఘం నాయకులు అబ్బన్న, దళిత సంఘాల నాయకులు మహేంధర్, రాహుల్, దమ్మపాల్ , మధుకర్, బింబిసార్, కిరణ్‌కుమార్, మహిళలు యువకులు పాల్గొన్నారు.

## మానవసేవయే మాధవసేవ

సారంగాపూర్, ప్రభాతవార్త :



న్యూపోచంపాడ్ గ్రా మానికి చెందిన పాపక్క వారి భర్త ముత్తన్నతో కలిసి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అనారోగ్య సమస్యలతో పాపక్క చేరిక య్యారు. ఆపరేష న్‌కు రక్తం తక్కువగా ఉందని తప్పనిసరిగా తెచ్చుకోవాలని వైద్యులు సూచించారు. ఆయాసపడుతూ బయల గేటువద్దకు రాగా అక్కడే విధులు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ విశాల్ వారి సమస్యను తెలుసుకుని రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. ఎవరు లేని మాకు దిక్కుతోచని స్థితిలో మాకు రక్తదానం చేసిన విశాల్‌కు వృద్ధులు ధన్యవాదాలు తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ జెవిడి ఎస్ ప్రసాద్, సూపరిండెంట్ దేవెంధర్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది ఏదో ఒక రకంగా వారికి తోచిన విధంగా సహాయపడుతున్నారని సూపర్‌వైజర్, సెక్యూరిటి గార్డ్, పేషెంట్‌కేర్ శానిటేషన్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ క్రాంతి, రాము, రమణ, జింక నవీన్, సందీప్, క్రాంతి, పవన్,ప్రశాంత్, శ్రీకాంత్, సాయికృష్ణ, ప్రవీణ్‌లు ఉన్నారు.

## ఘనంగాఅంబేద్కర్132వ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :




సోన్ మండలంలోని అన్ని గ్రామాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత ప్రజాస్వామ్యానికి అక్షరాభిషేకం చేసిన మహనీయులు బడుగు, బలహీనర్గాల హక్కులకు పునాదులు వేసిన గొప్ప రాజ నీతిజ్ఞులు అంబేద్కర్ అని, భారత రాజ్యాంగ రూపకర్త మొట్టమొదటి బ్యారిస్టర్, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల శైలిలో యువత నడుచుకోవాలని కోరారు. అనంతరం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడానికి అధికారులు, నాయకులు ప్రత్యేక వాహనాలలోబయలుదేరారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# నిర్మల్ వార్త



## అందరికీ స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి అంబేద్కర్

భైంసారూరల్, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికి స్ఫూర్తినిచ్చే వ్యక్తిగా నిలిచారని పేండ్‌పల్లి అంబేద్కర్ యుజన సంఘం అధ్యక్షులు బాకొల్ల మోహన్ అన్నారు. నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని పేండ్‌పల్లి గ్రామంలో శుక్రవారం రోజున అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పంచశీల, నీలి జెండా ఎగురవేసి, ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్ఐ భైంసా అధ్యక్షులు ప్రసంజిత్ హెమ్మే, పేండ్‌పల్లి అధ్యక్షులు బాకొల్ల మోహన్, ఎల్లన్న, భోజన్న, అనిల్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ విడిసి బౌద్ధ ఉపాసకఉలు తదితరులు పాల్గొన్నారు.

## కుభీర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కుభీర్, ప్రభాతవార్త :



కుభీర్ మండల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘంనగా జరుపుకున్నారు. మేజర్ గ్రామపంచాయతీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీరా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాసినటువంటి భారత రాజ్యాంగం బడుగు, బలహీనవర్గాల ప్రజలందరికి సమన్యాయం జరిగిందన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే పెద్దదని చెప్పారు. అనంతరం అంబేద్కర్ భవనానికి వచ్చి మాల కమిటి సభ్యులతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రమానికి పూలమాలలు వేశారు. అలాగే హనుమాన్ ఆలయం వద్ద చలివేంద్రం ప్రారంభించారు. కులమత బేధాలు లేకుండా అన్నివర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రతీ ఒక్కరికి సమాన హక్కులు కల్పించారన్నారు. అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను మరువలేనివని కొనియాడారు. అంబేద్కర్ లాంటి మహనీయుడు మనదేశంలో పుట్టడం ఎంతో అదృష్టమని అన్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్నిల అనిల్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లాంటి మేధావి భారతదేశానికి చేసిన సేవలను ప్రతీ ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఎస్సై ఎండి షరీఫ్ మాల కమిటి సభ్యులు, గ్రామస్థులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్‌లో అంబేద్కర్ విగ్రహం తీసుకుని ఊరిలో ర్యాలీ న్విహిస్తూ నృత్యాలు చేస్తూ తరలివెళ్లారు. గ్రామపంచాయతీ సర్పంచ్ మీరా విజయ్‌కుమార్, వైస్ ఎంపిపి మొహినొద్దిన్, ఎస్సై ఎండి షరీఫ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎన్నిల అనీల్, పీరాజీ, నాగలింగం, విక్రముద్దిన్, కళ్యాణ్, మున్నూరుకాపు మండల అధ్యక్షులు వివేకానంద రాజన్న, మాల కమిటి సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిన నాయకులు

ముధోల్, ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, దళిత సంఘాల నాయకులు, అభిమానులు, ప్రత్యేక బస్సులలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించిన సింగరేణి సంస్థ

మందమర్రి, ప్రభాతవార్త



శుక్రవారం బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి సింగరేణి ఎస్సీ, ఎస్టీ నాయకులు, ఉద్యోగులతో కలిసి మందమర్రి అంబేద్కర్ గ్రీన్‌పార్క్‌లో జెండా ఆవిష్కరించి పూలమాలతో అంబేద్కర్‌కి నివాళులు అర్పించారు. గ్రీన్‌పార్క్ నుండి సిఈఆర్ క్లబ్ వరకు ర్యాలి నిర్వహించిన అనంతరం సిఈఆర్ క్లబ్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సభను ప్రారంభించిన జియం. జియం మాట్లాడుతూ మొదటగా అందరికి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ మన దేశానికే కాక ప్రపంచమంతటికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బిఆర్.అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త తన జీవితం పీడిత జనోద్ధరణకు జరిపిన విరోచిత చరిత్ర తాను నమ్మిన దానిని లక్ష్య శుద్ధితో ఆచరించ సాహోసోపేతుడైన సత్యవాది. తాను తీసుకున్న నిర్ణయాలపై తాను నిలబడగల ధైర్యవంతుడు. భారతదేశంలో ఉన్న పేదవారికి బడుగు బలహీన వర్గాలకు ఆయన దేవుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా సింగరేణి హైస్కూల్ పిల్లలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం ఓదేలు, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఏఐటియూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ లైజన్ ఆఫీసర్ మైత్రేయ బందు, ఎస్సీఎస్టీ వెల్ఫేర్ లైజన్ ఆఫీసర్ జి.బాబు, సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ డివై జనరల్ సెక్రటరీ కె.తిరుపతి, ఏరియా సెక్రటరి, చిలుక రాజనర్సు, ఏరియా సెక్రటరి ఎ.రవి కుమార్, రీజనల్ వైస్ ప్రెసిడెంట్ తారాచంద్, మందమర్రి ఏరియా హెచ్ఓడిలు, అధికారులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### -ఎంపీపీ గడ్డం శ్రీనివాస్

దండేపల్లి, ప్రభాతవార్త

భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం దండేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో 125 అడుగుల ఎత్తు గల అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆవిష్కరించడం తెలంగాణ ప్రజలే కాకుండా దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని భారత రాజ్యాంగాన్ని రచించి మనం అనుభవిస్తున్న హక్కులు ఆయన కల్పించినవేనని కొనియాడారు ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హనుమంతరావు, ఎంపీడీఓ మల్లేశం,



ఎస్ఐ కె.ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, ఎంటిసిలు ముత్తే రాజన్న, బొడ్డు కమలాకర్, రాజుగూడ సర్పంచ్ లచ్చుపటేల్, కవిత, ఐకెపి విఓఏ సిబ్బంది అరుణ్, కవిత, ఐకెపి విఓఏలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు, శోభాయాత్ర

సారంగాపూర్, ప్రభాతవార్త :



దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో, ప్యారమూర్, రాం, చించోలి(బి) రవీంద్రనగర్, వివిధ గ్రామాలలో 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నక్క రాజన్న మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రతీ మనిషికి మానవత్వం ఉండాలని, ప్రకృతిపై ప్రేమ, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు తనను ఎవరైనా కలువడానికి వస్తే మీరు నా దగ్గరికి వచ్చే ముందు ఒక మొక్కనాటి నా దగ్గరకి రండి అనేవారని పేర్కొన్నారు. ఆనాడు అంబేద్కర్ ఇచ్చిన పిలుపుమేరకు అంబేద్కర్ చెప్పిన మాటలను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాల సాధనకు కృషిచేయాలన్నారు. అనంతరం పలు వీధులగుండా శోభాయాత్ర నిర్వహించారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు కొండ రమేష్, త్రినేష్, రాకేష్, ఉదయ్, దర్శనం శ్రావణ్, రామకృష్ణ, కార్తీక్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో రాష్ట్రన్యాయశాఖ కార్యదర్శి పూజలు

ముధోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శుక్రవారం రోజు రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి నర్సింహారావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వీరిని ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి అమ్మవారి ఆశీర్వాదం అందజేశారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్‌కి ఘన నివాళులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందం ర్భంగా ముధోల్ నియోజ కవర్గ బీజేపీ నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్ భైంసా పట్టణం లోని స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశమే కాకుండా ప్రపంచ దేశాలు సైతం ఒక పండుగలా ఆ మహనీయుడి జయంతి ఉత్సవాలు జరుపుకోవడం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. అంబేద్కర్ అణగారినవర్గంలో జన్మించి బడుగు, బలహీన వర్గాలలో వెలుగులు నింపిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో ప్రజలందరికి స్త్రీ పురుష లింగబేదం లేకుండా సమాన హక్కులు కల్పించింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ప్రజలకు ఓటుహక్కు కల్పించి రాజులను ప్రజలలో నుంచి వచ్చేలాచేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటుచేయడాన్ని భారతీయ జనతాపార్టీ స్వాగతిస్తుందని, అందుకు సంతోషం కానీ ఎన్నికలు దగ్గరకు రాగానే నీకు అంబేద్కర్ గుర్తుకు వచ్చిండా అని ప్రశ్నిస్తూ, దళితులకు మీకు నిజమైన ప్రేమ ఉంటే ఇప్పటికైనా మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, దళితులకు 3 ఎకరాల భూమి, దళితబంధు, దళితబస్తీ, దళిత ముఖ్యమంత్రి అని ఎన్నెన్నో హామీలన్నీ తుంగలో తొక్కి దళితుల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారన్నారు. నీ దొర అహంకారానికి త్వరలోనే ప్రజలు బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కుతో బుద్ధి చెప్తారన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మనమందరం ఒక ప్రతిజ్ఞ తీసుకుందామని, ఏదైతే అంబేద్కర్ కల్పించినటువంటి ఓటు హక్కుతో అది వజ్రాయుదం లాంటిదని, కాబట్టి దానిని మనం మందు సీసాలకు, డబ్బులకు అమ్ముకోకుండా ఆ ఓటు హక్కు ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుని అంబేద్కర్ కలలుకన్న సమసమాజ స్థాపనకు పునాది వేద్దామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

మంచిర్యాల వార్త



## భీంరావ్ రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ పితామహుడు భీంరావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రోజున పురపాలక సంఘం కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకట నారాయణ, మేనేజర్ నాగరాజు, కృష్ణ ప్రసాద్ రెవెన్యూ ఆఫీసర్, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన వీవోఏలు

హాజీపూర్, ప్రభాతవార్త



ఐకేపి వీవోఏలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ హాజీపూర్ మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఐకేపీ వీవోఏలు కనీస వేతనం 26వేలు చెల్లించాలని ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా కల్పించాలని, ఐడీ కార్డులు ఇవ్వాలని, అర్హత కల్గిన వీవోఏలను సీసీలుగా పదోన్నతి కల్పించాలని, జీవో నంబర్ 58ని సవరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, మహేందర్, అల్లంల చంద్రశేఖర్, శ్రీనివాస్, యశోద, రమాదేవి, లక్ష్మణ్, శారద, పద్మ, సరస్వతి, స్రవంతి, సత్తయ్య, సుమన్, జ్యోతి, సాగరికి, లక్ష్మీ, లత, సుమలత, అర్చన, కమలకర్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ ఆవరణములో గల అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం రోజున డివై.సి.ఎం.ఓ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ ఉషా చేతుల మీదుగా విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి, అంబేద్కర్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిట్ సెక్రటరీ నక్క సురేష్, డివైసిఓ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ జనార్ధన్, టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ ముద్దసాని కృష్ణ, టిబిజికెఎస్ సెంట్రల్ కమిటి మెంబర్ మేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

మందమర్రి, ప్రభాతవార్త



శుక్రవారం మందమర్రి పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని మందమర్రి పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఎస్సీ, ఎస్టీ సంఘ సభ్యులు వాకర్స్ అసోసియేషన్ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మొదలగువారు అంబేద్కర్ జయంతిని మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

# కాగజ్‌నగర్‌లో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్,కౌన్సిలర్లు , ఆయా ఉద్యోగ, ఉపాధ్యా సంఘం నాయకులు, అంబేద్కర్ అభిమానులు, అదే విధంగా బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, టీడీపి పార్లమెంట్ అధ్యక్షుడు గుళ్లపెల్లి ఆనంద్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళురల్పించారు. అదే విధంగా పట్టణంలోని సర్దార్ బస్తిలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. స్తానిక రామగుండం పవర్ హౌజ్ కాలనీలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావి శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు, అంబేద్కర్ అభిమానులు, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అయిల్‌పామ్ మొక్కల సాగుపై రైతులు ఆసక్తి చూపాలి

**-ఉద్యానవన శాఖ అధికారిణి శాంతి ప్రియదర్శిని**

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*

రైతులు ఆయిల్‌పామ్ మొక్కల సాగుపై ఆకస్తి చూపాలని, ఆయిల్‌పామ్ పంట సాగుతో అనేక ఉపయోగాలు ఉన్నాయని ఉద్యానవన శాఖ అధికారిణి శాంతి ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి గ్రామంలో పుప్పాల తిరుపతి అనే రైతు పొలంలో 5 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఉద్యానవన శాఖ అధికారిణి ఆయిల్‌పామ్ సాగు వల్ల ఉపయోగాలు, రాయతీల గురించి వివరించారు. ఆయిల్‌పామ్ పంటలని ఎలాంటి నేలలో అయినా ముంపుకి గురయ్యే నేలలో కూడా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఎకరానికి 57 మొక్కలు అవసరమవుతాయని, ఒక్కో మొక్క ఖరీదు 193 రూపాయలు కాగా ఇందులో 173 ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని, కేవలం రైతు ఒక్కో మొక్కకి రూ. 20 మాత్రమే చెల్లించాలని అన్నారు. అదే విధంగా బిందు సేద్యం పరికరాలు కూడా రాయితీతో ఇవ్వడం జరుగుతుందని ఎస్సీ,ఎస్టీ రైతులకి 100శాతం సబ్సీడి రాయితీ (జీఎస్‌టి మినహాయించి), బీసి రైతులకి 90శాతం రాయితీ (జీఎస్‌టి మినహాయించి) ఉంటుందని, మొక్కల సంరక్షణ మరియు నిర్వహణకి గాను ఎకరానికి సంవత్సరానికి రూ. 4200 రాయితీ



అందించబడుతుందని తెలిపారు. ఈ రాయితీ అనేది నాలుగు సంవత్సరాల వరకు వర్తిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ యువరాణి, మాజీ ఎంపిటిసి సభ్యులు పోచన్న, కో ఆప్షన్ సభ్యులు లస్మయ్య, మిలింద్, ఎఫ్ఈ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

*వాంకిడి,ప్రభాతవార్త :*



వాంకిడి మండల కేంద్రంలోని జేతశ్వన్ బుద్ధ విహార్, ఇందిరానగర్,భీంనగర్, రమాబాయ్ మహిళా మండలిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ ముండే విమలబాయ్, జడ్పీటిసి డాక్టర్ అజయ్‌కుమార్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన ఆయన తన జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు. దళితుడైన కారణంగా అంబేద్కర్‌ను అంటరానివాడిగా చూసేవారని, స్కూల్‌కు వెళ్లినా వేర్వేరుగా కూర్చోవాల్సిన సరిస్థితి ఏర్పడిందని, ఒక్కోసారి క్లాస్‌రూంలో కూర్చోనిచ్చే వారు కాదని, ఇన్ని కష్టాల మధ్య అంచెలంచెలుగా ఎదిగిన అంబేద్కర్ ఒక గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భీంరావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నింటికి మంచి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడాకరు. అంటరానితనంపై అలుపెరుగని పోరు చేశారని దళితులు, గిరిజనుల, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈకార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఉప్రే జయరామ్, వైస్ ప్రెసిడెంట్‌లు దుర్గం సునిల్, ఉప్రీ విజయ్, కార్యదర్శి మహుల్కర్ అశోక్, స్థానిక సర్పంచ్ బండే తుకారాం, పాండు, కుల సంఘ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్ మరియు ఇతర ఎంట్రన్స్ పరీక్షల ఉచిత కోచింగ్ ప్రారంభం

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాలిసెట్ మరియు ఇతర ఎంట్రాన్స్ పరిక్షల ఉచిత కోచింగ్ స్థానిక డీఆర్‌సిలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ప్రారంభించారు. మొదటగా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాబాసాహెబ్ అంబద్కర్ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతీ మనిషికి జీవించే హక్కును సమానత్వం హక్కును ప్రతిపాదించడానికి కానీ నేటి సమాజంలో బలమైన వాడిచేత బలహీనుడు వేధించబడుతున్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వం జీవించే హక్కుని సమానత్వం హక్కుని ఆధారంగా చేసుకుని అనేక రెసిడెన్షియల్ పాఠశాలలు హాస్టల్‌లో నెలకొల్పుతోందని వాటిలో జాయిన్ అయి ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే సమానత్వ హక్కుని పొందగలుగుతాయని పేర్కొన్నారు. అందుచేతనే పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పేద పిల్లల పాలిసెట్ మరియు ఇతర ఎంట్రాన్స్‌ల కోచింగ్ ఇవ్వడం ద్వారా వారిని మంచి రెసిడెన్షియల్ కళాశాలలోనూ పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్ పొందేలా కోచింగ్ ఇన్ కోచింగ్ ఇస్తున్న ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవాజి, శ్రీలత, వరలక్ష్మి, శ్రీశైలం, కిష్టారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి,చిన్నరాస్పల్లి,ఈస్‌గాం, చింతగూడ,చింతగూడ కోయవాగు గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోయవాగు గ్రామంలో చింతగూడ కోయవాగు గ్రామ అంబేద్కర్ సంఘం సభ్యులు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపి అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, సిర్పూర్ నియోజకవర్గ బీజేపి నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావుతో పాటు పలువురు పూలమాలలు వేశారు. అదే విధంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈస్‌గాం గ్రామంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఈస్‌గాం సర్పంచ్ మల్లేష్,ఎంపిటిసి కుమార్‌తో పాలు పలువురు అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ విగ్రహానికి,అంబేద్కర్‌చ చిత్రపటానికి పూమాలలు ఘన నివాళులర్పించారు. చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి ఘననివాళులర్పించారు.

**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

# చింతగూడ, కోయవాగు గ్రామాల్లో ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*




కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ, చింతగూడ కోయవాగు గామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి పంచశీల జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడిచి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, గ్రామ కార్యదర్శి కుమ్మరి హరీష్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్, మాజీ ఎంపిటిసి నాగేందర్, కోయవాగు ఉప సర్పంచ్ ఆదెరాజు, మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు, కోయవాగు మాజీ సర్పంచ్ మల్లేష్, కలీం, వీఆర్ఓ విజయ్, పోచయ్య,జాడి శివరాం, విలాస్,అరుణ్, దేటి రమేష్‌బాబు,ప్రేమ్, విలాస్, చంద్రయ్య, అశోక్,కాంప్రె విజయ్, ధన్‌రాజ్, శ్యామ్ కుమార్, ఆదెరుపతి,రాజు,రాజన్న, రాజేష్,కృష్ణ, భీష్మ, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మెమోరియల్ ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు స్పందన

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*





రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్బంగా శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగులో నిర్వహించిన అంబేద్కర్ మెమోరియల్ మెగా హెల్త్ క్యాంపుకు స్పందన వచ్చినట్లు ప్రజా బంధు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ పాల్వాయి హరీష్, జనరల్ సర్జన్ డాక్టర్ మల్లికార్జున్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సాయి వివేక్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వీణ, చెవి,ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ హారిక, డీఎంఓ డాక్టర్ లోకేషన్‌లు పాల్గొని సుమారు 500 మందికి రక్త పరీక్షలు, సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా వైద్య శిబిరానికి సహకరించిన జాడి దీపక్, కొండ తిరుపతి, ఈర్ల విశ్వేశ్వర్‌రావు, చింతగూడ కోయవాగు గ్రామస్థులకు, ప్రజా బంధు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ధన్యవాదాలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ కాగజ్‌నగర్ టౌన్ ఏఈ కమలాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి సబ్ స్టేషన్‌ల నెలవారి మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు అంబేద్కర్

**- ఎంపీపీ పోటే శోభాబాయి**




ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికీ నిలిచిపోయిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కన్ అని మండల ఎంపీపీ పోటే శోభాబాయి కొనియాడారు. శుక్రవారం డాక్టర్ అంబేద్కర్ 132 జయంతిని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘణంగా నిర్వహించారు. ముందుగా స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరెంగ గాంధారి సుంకట్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షులు సర్కాలే శివాజీ ఆధ్వర్యంలో సమతా సైనిక్ దళ్ ద్వారా గౌరవ వందనం, పంచశీల జెండాను ఆవిష్కరించి బుద్ధ వందనం స్వీకరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జెండా ఊపి సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ భారీ బైక్ ర్యాలీ జై భీమ్.. జైభీమ్ అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల గుండా సాగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా రాజ్యాంగా నిర్మాతగా భారతీయల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక సార్వభౌమధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పుష్పలత, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరెంగ గందారి సుంకట్‌రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డోంగ్రే మారుతి పటేల్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అంజద్, ఎస్సీ, ఎస్టీ జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు గెడం సుమన్‌బాయి, ఎస్పై సునీల్, ఎంపీటీసీ గిత్తే ఆశాబాయి, స్వర్ణలత, కో ఆప్షన్ సభ్యుడు మీర్జా జీలాని బేగ్, మాజీ ఎంపీపీ కనక తుకారాం, ఉప సర్పంచ్ టైహిర్ గణేష్, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ షేకావత్ దీపక్‌సింగ్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మరప రాజు, బీఎస్పీ జిల్లా కార్యదర్శి మీర్జా అరీఫ్‌బేగ్, ఆదివాసీ ఆంద్ సంఘం జిల్లా అధ్యక్షులు ముఖడే విష్ణు, దళిత సంఘాల నాయకులు కాంబ్లే ఉత్తం, సావంత్ లహుదాస్, భవలే సత్యానంద్, భీం ఆర్మీ ఖానాపూర్ నియోజక వర్గ అధ్యక్షులు పరత్‌వాగ్ దత్త పాల్గొన్నారు.

# అంబేద్కర్ త్యాగాలకు వెలకట్టలేం

**- దళిత సంఘాల నాయకులు**



ఆదిలాబాద్, ప్రభాతవార్త: అంబేద్కర్ త్యాగాలకు వెలకట్టలేమని ఆయన రాసిన రాజ్యాంగాన్ని ఎప్పటికీ మరువలేమని దళిత సంఘాల నాయకులు బహుజన సంఘాల నాయకులు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం, బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ముందుగా గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డీజేతో అంబేద్కర్ పాటలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రాసి ఉండకపోతే బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇంకా కష్టాలు పడుతుండేవారని అన్నారు. పిల్లలందరినీ మంచి ఉన్నత చదువులు చదివించి అంబేద్కర్ మార్గంలో నడిపించాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం సమయంలో బ్లూ

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బోథ్, ప్రభాతవార్త: బోథ్ నియోజక వర్గ కేంద్రంలో బోథ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కాలనీ నుంచి ప్రారంభమైన ఊరేగింపులో మండలంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున యువజన సంఘాల సభ్యులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ అంటరానితరం ఆకలి బాధలు దూరం చేసిన ఆర్థిక వేత్త, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంది ప్రవీణ్, స్థానిక సర్పంచ్ సురేందర్‌యాదవ్, జడ్పీటీసీ సంధ్యారాణి, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు



జైనథ్, ప్రభాతవార్త: మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీఓలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సాత్నాల చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, ఓబీసీ జైనథ్ మండల అధ్యక్షులు పిడుగు స్వామి యాదవ్, బద్ధం సురేష్‌రెడ్డి, గడ్డం రవీందర్‌రెడ్డి, రెంజర్ల రాజన్న, దర్కి లింగన్న, దీపాయిగూడ ఎంపీటీసీ కరుణాకర్‌రెడ్డి, ఆర్ఐ నితిన్‌కుమార్, ఆర్ఐ విజయ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాందాస్, వీఆర్ఏ వెంకటరమణ పాల్గొన్నారు.

# యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

జైనథ్, ప్రభాతవార్త: మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ భవనం నుంచి ఊరువాడ డీజే పాటలతో అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం జరిగింది. ప్రతి వాడ నుంచి జైనథ్ పరిధిలోని బస్టాండ్ ఏరియాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గరికి చేరుకొని పూలదండలు వేసి నినాదాలు ఇచ్చారు. అన్నదాన కార్యక్రమం కూడా జరిపించారు. ఈకార్యక్రమంలో మాల సంఘం మండల అధ్యక్షుడు సంజీవ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆడెల్లు, చిలక చిన్నన్న, సొసైటీ సెక్రటరీ జి గంగన్న, జైనథ్ గ్రామ మాల సంఘం అధ్యక్షుడు కారం కార్తీక్, చలపతి, మాల సంఘం గౌరవాధ్యక్షులు కె.దేవన్న, ఎల్ సత్యనారాయణ, జి. సత్యనారాయణ, దానిపెల్లి గంగన్న, శ్రీహరి పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీలో....

జైనథ్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సచివాలయంలో అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో




ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆడేల్లు, ఎంపీటీసీ సుదర్శన్, ఎండోమెంట్ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, కారోబారి ఆనంద్‌రావు, గ్రామపెద్దలు గడ్డం పోతారెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మన్నయాదవ్; డి సంజీవ్ పాల్గొన్నారు

# ఆదిలాబాద్ వార్త

**మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్**

## అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివి

**-ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్**



ఉట్నూర్, ప్రభాతవార్త: సమసమాజ నిర్మాణానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని ఏపీఓ కనక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో డాక్టర్ భీంరావు, రాంజీ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఏపీఓ, డీడీ, ఏఓ రాంబాబు, అధికారులు సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, సంఘసంస్కర్త అని, సమసమాజ నిర్మాణం కోసం ఆయన చేసి సేవలు మరువలేనివని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు వైద్యాధికారి కొమురం బాలు, ఈఈ రాథోడ్ భీంరావు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీన్, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు



జైనథ్, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 132 జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సాత్నాల చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, ఓబీసీ జైనథ్ మండల అధ్యక్షులు పిడుగు స్వామియాదవ్, బద్ధం సురేష్‌రెడ్డి, గడ్డం రవీందర్‌రెడ్డి, రెంజర్ల రాజన్న, దర్కా లింగన్న, సామ సతీష్‌రెడ్డి, శివనందు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

నేరడిగొండ, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ యుజవన సంఘం సభ్యలు, డీఎస్పీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పెంట వెంకటరమణ, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ దావుల భోజన్న ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గాజు నరేందర్ మహరాజ్, ఉపాధ్యక్షులు మద్దెల ఆడెల్లు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, డీఎస్పీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ మహరాజ్, మండల డీఎస్పీ నాయకులు గాజుల గంగయ్య మహారాజ్, రాజు మహారాజ్, శంకర్ మహారాజ్, గంగాధరి, రవి, గజ్జల లక్ష్మణ్, ఇస్లాం మతపెద్దలు, వాజిద్, ఆర్శద్, సిద్దిక్, సంతోష్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



ఉట్నూర్, ప్రభాతవార్త: ఉట్నూర్ పట్టణంలోని ఐబీ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జాదవ్ సుమన్‌బాయి పాల్గొన్నారు.

# పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని ఎల్లాగౌడ్ తోటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. డాక్టర్ విద్యావతి, డాక్టర్ నవీద్ అహ్మద్, డాక్టర్ వీణ, పద్మశాలీ సంఘ నాయకులు రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్ అభినందించారు. అనంతరం వారికి సర్టిఫికెట్లను అందజేశారు. . ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు బూర సమ్మయ్య, గడదాసు నారాయణ, ఉపాధ్యాక్షులు వంగరి రవికుమార్, గౌరవ సలహాదారులు గడదాసు శంకరయ్య, సంయుక్త కార్యదర్శి సామల సదాశివ్, అడేటి రమేష్, వార్డ్ ఇంచార్జిలు చిందం అశోక్, బూర కుమార్, కొంగ వెంకటేశం, దాసరి శ్రీకాంత్, మచ్చ రవీందర్, ఈగ రాజేష్, దోమల సురవర్ధన్, ఈగ రాజేష్, దోమల సురవర్ధన్, జాకర్ రాంకుమార్, ఎనగంటి రంగస్వామి, దాసరి విజయ,దాసరి హరీష్, భూపతి, బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ అశోక్, మహేష్, సంతోష్,రాజేష్, పాల్గొన్నారు.

# భారత్ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :**

భారత జాగృతి కాగజ్‌నగర్ మండల కన్వీనర్ ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత్ జాగృతి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు పర్శ చంద్రశేఖర్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూమాల వేసి పూలతో పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆవయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భట్టుపల్లి గ్రామ సర్పంచ్ మెస్రం ఉమా, భారత్ జాగృతి సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ డోకె దామోదర్, జిల్లా కో కన్వీనర్ శంకర్, విద్యార్థి విభాగం కాగజ్‌నగర్ మండల కన్వీనర్ పసుల వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు వర్ష, భట్టుపల్లి అంబేద్కర్



సంఘం నాయకులు పిప్పిరి చరణ్‌దాస్, రాంటెంకి కృష్ణ,అర్జున్, మోహన్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లిన అంబేద్కర్ అభిమానులు

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఆవిష్కరణ సందర్భంగా శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి, అంకుసాపూర్,ఆయా గ్రామాల అంబేద్కర్ అభిమానులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు బస్సును జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లిన వారిలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అంబేద్కర్ అభిమానులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**బెజ్జూర్, ప్రభాతవార్త :**



బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బుద్ధ విహార్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అంబేద్కర్ యువజన సంగం మండలాధ్యక్షుడు చునార్కర్ వాసుదేవ్ పంచశీల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు కోండ్ర జగ్గాగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సకారాం, బౌద్ధ సమాజ్ మండల అధ్యక్షుడు కుమ్మరి పోషన్న, తాలూకా ఉపాధ్యాక్షులు దుర్గం దేవాజి, సర్పంచ్ తలండి తిరుపతి, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు కోండ్ర బ్రహ్మయ్య, దుర్గం నారాయణ, కుమ్మరి పోశం, దుర్గం తిరుపతి, దుర్గం రవి, కుమ్మరి శంకర్, రామయ్య, కుమ్మరి రాములు, భాస్కర్, పెంటయ్య, యువకులు రాహుల్,కిరణ్, రాజ్‌కుమార్, సాయి,వమాన్, తిరుపతి పాల్గొన్నారు.

## మదీనా మజీద్‌లో ఇఫ్తార్ విందు

**బేల, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మదీనా మజీద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ కుంట రఘుకుల్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా పవిత్ర రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలు మౌలానా నియాజ్‌కు ఖర్జూర పండ్లను తినిపించి ఉపవాసాన్ని విరమింపజేశారు. ఈకార్యక్రమంలో మండల ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో మండల కేంద్రంలో చేయాలని ఎంపీపీ విన్నవించారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులకు మాజీ ఎంపీపీ రఘుకుల్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి గ్రామంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి తిరుపతి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి దుర్గం విశాల్, సీనియర్ నాయకులు లహన్‌రాజు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో ఘనంగా అంబేద్కర్ ఉత్సవ్ ర్యాలీ

**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఉత్సవ కమిటి కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవ్ ర్యాలీని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ దీక్ష భూమి నుండి ఎన్‌టీఆర్ చౌరస్తా, శివాజి చౌక్, నౌగాంబస్తీ, శ్రీరామ్‌నగర్ కాలనీ, సర్‌సిల్క చౌక్, జైభీమ్ కాలనీ, రాజీవ్‌గాంధీ చౌరస్తా, చంద్రమణి బుద్ధ విహార్, సుభాష్‌రోడ్,అంబేద్కర్ చౌరస్తా, సర్దార్‌బస్తీ, ఎస్పియం పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో జడ్పి చైర్‌పర్సన్ కోనేరు కృష్ణారావు మజ్జిక పంపిణి చేశారు.ఆయా సంఘాల ఆధ్వర్యంలో అన్నదానం, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటి సభ్యులు, అంబేద్కర్ సంఘం సభ్యులు, అంబేద్కర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిన మహా మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ భారత దేశ ప్రజల గుండెల్లోనే కాకుండా ప్రపంచ దేశాలకు ఆయన చిరస్మరణీయంగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. దేశానికి దారిచూపించిన బహుజన దేవుడని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డు అందుకున్న విశ్రాంత ఉద్యోగికి సన్మానం

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**



విద్యుత్‌శాఖ కార్యాలయంలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన నిర్మల్ బుధవార్‌పేట్ మోచీ గల్లీ ప్రాంతానికి చెందిన బైరి శంకర్ ఇటీవల హైదరాబాద్‌లో ఐఏఎస్ అధికారి యోగితా రాణా చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని మోచీగల్లి సంఘ భవనంలో శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయన్న, రాజేంధర్, సింది లింగన్న, రాజు,శ్రీను, రాము, శ్రీకాంత్, రమేష్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప సేవాసమితి విషుపూజ సందర్భంగా అన్నదానం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ పట్టణంలోని గాంధీచౌక్ ప్రాంతంలో అయ్యప్ప విషుపూజ సందర్భంగా శుక్ర వారం రోజు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మురళీకృష్ణ ఆలయంలో అయ్యప్పస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్న హారతి కార్యక్రమం చేపట్టారు. గత 13 సంవత్సరాల నుంచి ఏప్రిల్ 14వ తేదిన అయ్యప్ప విషుపూజ నిర్వహించడం జరుగుతూ వస్తుందని, ఇందుకుగాను మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం సమయంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మేడారం అపర్ణ ప్రదీప్, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిర్పూర్ (టి),ప్రభాతవార్త :**

సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు తహసీల్దార్ రియాజ్ అలీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



ఆయన మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అనేక విధాలుగా కృషిచేశారని పేర్కొన్నారు. సమానత్వం సమ న్యాయం అందరికి అభివృద్ధి ఫలాలు అందాలని ఆశించిన గొప్ప మహోనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ ఆర్ఐ జుగాజీరావు, బీఆర్ఏ ఖైరతాలి, చంద్రశేఖర్, రమేష్, ఓం ప్రకాష్, దావలత్,శ్రావణ్, వాజీద్, ఇమ్రాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మహామేధావి బాబాసాహెబ్ అంబేద్కర్

- ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు
- తెలంగాణ ప్రాంత సంపర్క ప్రముఖ్ సుంకరి సాయి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :
నిర్మల్ పట్టణంలోని రాంరావుబాగ్ కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను హిందూవాహిని ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత సంపర్క ప్రముఖ్ సుంకరి సాయి, హిందూవాహిని ఇందూర్ విభాగ్ ప్రముఖ్ మందుల విక్కిలు, హిందూవాహిని నాయకులు, యువకులు కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ గర్వించదగ్గ మేధావిగా భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచం నలుమూలల చాటిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన భారతదేశానికి చేసిన సేవలను ప్రతీఒక్కరు గుర్తుంచు కోవాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకోసం ఆయన ఎంతో శ్రమించారన్నారు. భారతదేశానికి రాజ్యాంగం రచించి అందరికి సమన్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని నాయకులు చందుల శంకర్, మాన్పూరి విజయ్, మేకల రాహుల్, వంశీ, రుషి, అరుణ్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.

**భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో...**

నిర్మల్ జిల్లా కేంద్రంలో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పట్టణంలోని మినీట్యాంక్‌బండ్ ధర్మసాగర్ చెరువు వద్దగల అంబేద్కర్ విగ్రమానికి భజరంగ్‌దళ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భజరంగ్‌దళ్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు బడుగు, బలహీనవర్గాలకు సమన్యాయం చేశారన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారకు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ నాయకులు పాతర్ల నరేష్, పతికె రమేష్, కూన సతీష్, సాయికుమార్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

**ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో....**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం రోజు ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీకి పట్టం



కట్టినట్లయితే అంబేద్కర్ ఆశయాలకుఅనుగుణంగా ఉచిత విద్య, వైద్యం, ఢిల్లీ పంజాబ్ తరహాలో అద్భుతమైన పాలన అందిస్తామన్నారు. ఒకేరకమైన విద్యా,వైద్యాన్ని అందించి దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దే అవకాశాన్ని ఆమ్ ఆద్మీ పార్టీకి ఇవ్వాలన్నారు.

## పాలిసెట్ మరియు ఇతర ఎంట్రాన్స్ పరీక్షల ఉచిత కోచింగ్ ప్రారంభం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాలిసెట్ మరియు ఇతర ఎంట్రాన్స్ పరిక్షల ఉచిత కోచింగ్ స్థానిక డీఆర్‌సిలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ప్రారంభించారు. మొదటగా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతీ మనిషికి జీవించే హక్కును సమానత్వం హక్కును ప్రతిపాదించడానికి కానీ నేటి సమాజంలో బలమైన వాడిచేత బలహీనుడు వేధించబడుతున్నాడని పేర్కొన్నారు. అందుచేతనే పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పేద పిల్లల పాలిసెట్ మరియు ఇతర ఎంట్రాన్స్‌ల కోచింగ్ ఇవ్వడం ద్వారా వారిని మంచి రెసిడెన్షియల్ కళాశాలలోనూ పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్ పొందేలా కోచింగ్ ఇన్ కోచింగ్ ఇస్తున్న ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవాజి, శ్రీలత, వరలక్ష్మి, శ్రీశైలం, కిష్టారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిలో 132 కిలోల కేక్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :
నిర్మల్ జిల్లా కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి రోజున పట్టణ ంలో జాతీయ రహ దారిపై పట్టణ యువ కులు అంబేద్కర్ చిత్రపటంను వాహ నంలో ఉంచి మినీట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. డిజె పాటలకు నృత్యాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తర్వాత అంబేద్కర్ విగ్రహం వద్ద 132 కిలోల భారీ



కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా పట్టణ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## బడుగు బలహీన వర్గాల ఆరాధ్యదైవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్

ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :



బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం, భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు సదా ఆచరణనీయమని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, చాహత్ బాజ్‌పాయిలు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా జిఆల్ల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమి ఫంక్షన్ హాల్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అణగారిని కులంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి మహోన్నత వ్యక్తిగా ఎదిగారని, నేడు మనం అనుభవిస్తున్న ప్రాథమిక హక్కులు, విధులు కల్పిస్తూ ప్రపంచంలోని అత్యంత విలువైన రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి అందించారని అన్నారు. రాజ్యాంగంలో రిజర్వేషన్‌ను కల్పించి అన్ని వర్గాల వారికి ఫలాలు అందే విధంగా కృషిచేశారని, ఆయన ఆశయాలన ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారులు, జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గాదవేని మల్లేష్, ఫ్యాక్స్ చైర్మన్ అలీబిన్ అహ్మద్, దళిత సంఘాల నాయకులు జాడే బాపు, అశోక్,తుకారాం, హక్కు, మనోహర్, రేగుంట కేశవరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

కెరమెరి, ప్రభాతవార్త :
కెరమెరి మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందుర్తిరామ్ సాంగ్ సర్పంచ్ జగన్నాథ్‌రావు, ఉప సర్పంచ్ నిసార అహ్మద్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్రంగ శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు ఏందో శ్రీనివాస్, సీఐటియూ మండల కన్వీనర్ కుటివెల్లా ఆనంద్‌రావు, పంచాయతీ కార్యదర్శి భీమయ్య, కారోబారి గడ్డలు ఎంకన్న, సభ్యులు రామ్ కిషన్, గ్రామ పంచాయతీ సిబ్బంది నరేష్, యువత, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

చింతలమానేపల్లి, ప్రభాతవార్త :



చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని సిర్పూర్ సివిల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి పి.రవి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు పేదరికి అడ్డు కాదన్నారు. తల్లి దండ్రుల ఆశయ దిశగా నడవాలన్నారు. రాజ్యాంగంలో త్రీ ఒక్కరికి సమాన హక్కు ఉంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులతో పాటు ప్రతీ ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. గృహహింస చట్టం చైల్డ్ లేబర్ యాక్ట్ ర్యాగింగ్ మైనర్ బాలికల వివాహాలపై న్యాయ సేవా సంస్థ అందించే సేవలతో పాటు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలను సందర్శించారు. తరగతి గదులు, వంటశాల గదులు,త్రాగునీరు, మరుగుదొడ్లు పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ కిషోర్, గణపతి, కళ్యాణ, ఎస్ఐ గుంపుల విజయ్, ఎస్ఓ శ్రీజనందిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 18 నుండి జిల్లా కేంద్రంలో సదరం క్యాంపు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈనెల 18 నుండి 25 వరకు సదరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఓ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సదరం వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 18న ఎముకలకు సంబంధించిన సందరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా 19న మూగ/చెవిటి ఉన్న వారికి, 20న మానసిక వైకల్యం ఉన్న వారికి, 25న కంటి చూపు ఉన్న వారికి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపుకు హాజరయ్యే వారు ముందుగా తమ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వికలత్వ పరీక్ష చేయించుకుని స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు జిల్లాలోని దివ్యాంగులు ఈ సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

బెజ్జూర్, ప్రభాతవార్త :
బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. బుద్ధ విహార్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అంబేద్కర్ యువజన సంగం మండలాధ్యక్షుడు చునార్కర్ వాసుదేవ్ పంచశీల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు కోండ్ర జగ్గాగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సకారాం, బౌద్ధ సమాజ్ మండల అధ్యక్షుడు కుమ్మరి పోషన్న, తాలూకా ఉపాధ్యాక్షులు దుర్గం దేవాజి, సర్పంచ్ తలండి తిరుపతి, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు కోండ్ర బ్రహ్మయ్య, దుర్గం నారాయణ, కుమ్మరి పోశం, దుర్గం తిరుపతి, దుర్గం రవి, కుమ్మరి శంకర్, రామయ్య, కుమ్మరి రాములు, భాస్కర్, పెంటయ్య, యువకులు రాహుల్,కిరణ్, రాజ్‌కుమార్, సాయి,వమాన్, తిరుపతి పాల్గొన్నారు.

